విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ మంగళవారం 10 జూన్ 2025 పేజీలు : 6 వెల : 2.00


## మేఘాలయలో హనీమూన్‌కు వెళ్లిన జంట కేసులో ట్విస్ట్

## కాంట్రాక్ట్ కిల్లర్లకు సుపారీ ఇచ్చిన భార్య




మేఘాలయలో హనీమూన్‌కు వెళ్లిన ఇండోర్ జంట అదృశ్యం కేసు ఆశ్చర్యకర మలుపు తిరిగింది. భార్య సోనమ్ తన భర్తను సుపారీ ఇచ్చి మరీ చంపించిందని తేలింది. మే 11న వివాహం చేసుకున్న రాజా రఘువంశీ, సోనమ్ దంపతులు మే 20న మేఘాలయ చేరారు.మే 22న మౌలాకియాత్ గ్రామంలో ద్విచక్ర వాహనం అద్దెకు తీసుకుని 'లివింగ్ రూట్ వంతెన' చూడటానికి బయలుదేరారు. ఆ తర్వాత వారి ఆచూకీ తెలియకుండా పోయింది. జూన్ 2న సోహ్రా సమీపంలోని జలపాతం లోయలో రఘువంశీ మృతదేహం లభ్యమైంది. కత్తి గాయాలతో ఉన్న శవం హత్య అని పోలీసులు ధృవీకరించారు.సోనమ్ ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చేపట్టగా, ఆమె ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్‌లో లొంగిపోయింది. ఆమెను, మరో ముగ్గురు నిందితులను మేఘాలయ పోలీసులు అరెస్టు చేశారు. రఘువంశీని హత్య చేయడానికి సోనమ్ కాంట్రాక్ట్ కిల్లర్లకు సుపారీ ఇచ్చినట్లు విచారణలో తేలింది. ఈ దారుణ హత్య వెనుక ఉన్న కారణాలను లోతుగా పరిశీలిస్తున్నట్లు డీజీపీ తెలిపారు.రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లో ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం నిర్వహిస్తోంది. వివాహం తర్వాత హనీమూన్‌కు వెళ్లిన ఈ జంట అదృశ్యం కేసు స్థానికంగా కలకలం రేపింది. సోనమ్ నేతృత్వంలో జరిగిన ఈ హత్యలో ఇతర నిందితుల సంఖ్యను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీసులను ప్రశంసించారు.ఈ హత్య కేసు మేఘాలయలో సంచలనం సృష్టించింది. సోనమ్ సుపారీ ఇచ్చిన వివరాలు, హత్య వెనుక ఉద్దేశాలు ఇంకా పూర్తిగా వెల్లడి కావాల్సి ఉంది. పోలీసులు మరింత లోతైన విచారణతో నిందితులను పట్టుకునే పనిలో ఉన్నారు.

## బోనాల పండుగకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు...




తెలంగాణా బోనాల పండుగకు సిద్ధమవుతున్నాయి.ఈ నెల 26 నుంచి ఆషాఢ బోనాల వేడుకలు ప్రారంభమై నెలరోజుల పాటు జరగనున్నాయి. తొలుత గోల్కొండ జగదాంబ మహంకాళి ఆలయంలో బోనం సమర్పిస్తారు. హైదరాబాద్?లో 28 ప్రముఖ ఆలయాలు ఉండగా వీటి పరిధిలో బోనాలు నిర్వహించనున్నారు. ఆయా ఆలయాల్లో పూజా కార్యక్రమాలకు హాజరయ్యే అతిథుల వివరాలను ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్లు లిస్ట్ అవుట్ చేశారు. అంతేకాకుండా, గతంలో జరిగిన పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది.ఆలయాలకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. చలువ పందిళ్లు వేస్తున్నారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. బోనం సమర్పణలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ ఇబ్బందులపై రివ్యూలు నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లపై అధికారులకు ఇప్పటికే మంత్రి కొండా సురేఖ, కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ ?ద్వారా దిశానిర్దేశం చేశారు. ఒకటిరెండ్రోజుల్లో ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్టు తెలిసింది. బల్కంపేట ఎలమ్మ ఆలయంలో జులై 1న...బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో జులై 1వ తేదీన బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే, 13, 14 తేదీల్లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో, 20, 21 తేదీల్లో లాల్ దర్వాజా సింహవాహినీ మహంకాళి ఆలయంలో, నాచారంలోని మహంకాళి సమేత మహంకాళేశ్వర ఆలయంలో బోనాలు ఉంటాయని అధికారులు వెల్లడించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## విద్యా సంస్థలకు కీలక ఆదేశాలు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 12 నుంచి తెలుసుకోనున్న పాఠశాలలు. పాఠశాలలో నడుస్తున్న వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 25,677 విద్యాసంస్థల బస్సులు ఉంటే ఇప్పటి వరకు 17,020 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 8,657 బస్సులు కూడా సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని సూచించారు. 15 ఏండ్లు దాటిన విద్యాసంస్థల బస్సులు ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై తిరగొద్దని సూచించారు. ఆ వాహనాల్లో విద్యార్థులను రవాణా చేస్తే సీజ్ చేయడమే కాకుండా యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యాసంస్థల వాహనాల నిర్వహణ బాధ్యత ఆయా యాజమాన్యాలదే అని తెలిపారు. పరిమితికి మించి విద్యార్థులను తీసుకొని వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని అన్ని జిల్లాల రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈనెల 12 నుంచి పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి. విద్యార్థుల ట్రాన్స్ పోర్ట్ పై స్కూళ్ల వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలని రవాణాశాఖ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,677 విద్యాసంస్థల బస్సులు ఉంటే ఇప్పటి వరకు 17,020 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 8,657 బస్సులు కూడా సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని సూచించారు.

## జూన్ 30వ తేదీ వరకు రేషన్‌ను

## తీసుకోవచ్చని అధికారులు స్పష్టం



తెలంగాణాలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు లబ్ధిదారుల సౌలభ్యం కోసం మూడు నెలల రేషన్‌ను ఒకేసారి తీసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వర్షాకాలం, వరదల ముప్పును దృష్టిలో ఉంచుకుని మూడు నెలల రేషన్ సరుకులను ఒకేసారి అందించడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ద్వారా ఆహార భద్రత పథకాల ప్రయోజనాలను మరింత మందికి చేరవేయడం, పంపిణీ ప్రక్రియను సులభతరం చేయడం ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. సాధారణంగా ప్రతి రేషన్‌షాపులో నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్‌తో పాటు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తారు. అయితే ఈసారి ఈ గడువును గణనీయంగా పొడిగించడం రేషన్ కార్డుదారులకు ముఖ్యంగా కార్మికులకు, వృద్ధులకు, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఎంతో ఉపశమనం కల్పిస్తుంది. పౌరసరఫరాల శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, మూడు నెలల స్టాక్ రేషన్ షాపులలో అందుబాటులో ఉంటుంది. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా, జూన్ 30వ తేదీ వరకు తమకు కేటాయించిన రేషన్‌ను తీసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాలలో గతంలో స్టాక్ లేక ప్రజలు రేషన్ తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈసారి ప్రభుత్వం ముందుగానే తగినంత రేషన్ అందుబాటులో ఉంచింది

## హత్య కేసును ఛేదించిన పోలీసులు



జగిత్యాల జిల్లా కొండగట్టు హత్య కేసులో వీడిన మిస్టరీ.ఎనిమిది మంది నిందితుల్లో ఇద్దరు మైనర్లు.ఉప్పు రమణారెడ్డి అనే యువకుడిని దారుణంగా హత్య చేసి పూడ్చిపెట్టిన ఘటన కొండగట్టులో కలకలం రేపిన విషయం తెలిసిందే. మృతుడి సోదరుడు ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు వారం రోజుల వ్యవధి లోనే మర్డర్ మిస్టరీని ఛేదించారు. ఈ క్రైమ్ లో ఇన్వాల్వ్ అయిన 8 మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు కేసు వివరాలను జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ సోమవారం మీడియాకు వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాలకు ప్రకారం కొండగట్టు ముత్యంపేటకు చెందిన ఉప్పు రమణారెడ్డి ఈనెల 2వ తేదీన అదే గ్రామానికి చెందిన బండి సిద్ధూ ఇంటి వద్ద జరుగుతున్న హల్ది ఫంక్షన్ కు వెళ్లి గొడవకు దిగాడు.మళ్ళీ అదే రోజు సాయంత్రం రమణారెడ్డి మరోసారి బస్టాండ్ వద్ద గొడవకు దిగడంతో మాట్లాడుకుని సెటిల్ చేసుకుందామని సిద్ధూ అతడి స్నేహితులు అయిన వినయ్, ఈశ్వర్ లు కొండగట్టు మెట్ల మార్గం సమీపంలోని నిర్మానుష్య ప్రదేశానికి రమణా రెడ్డి ని తీసుకువెళ్లారు. తర్వాత ముగ్గురు కలిసి కొట్టి హతమార్చి ఎవరికీ అనుమానం రాకుండా అక్కడే గుంతలో పూడ్చిపెట్టినట్లుగా వివరించారు. ఈ హత్య కేసులో నిందితులకు దాసరి ఆకాష్, మంచినీళ్ల అజయ్, పంజాల మధు తో పాటు మరో ఇద్దరు మైనర్లు సహకరించినట్లుగా పోలీసులు గుర్తించారు.అరెస్టు చేసిన నిందితులను రిమాండ్ కు తరలించగా వారి వద్ద నుండి తొమ్మిది సెల్ ఫోన్ లు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. ఇదిలా ఉండగా మృతుడు ఉప్పు రమణారెడ్డి పై ఇప్పటికే 24 పోలీస్ కేసులు ఉన్నాయని కరీంనగర్ పోలీసులు పీడీ యాక్ట్ పెట్టగా గతంలో జైలుకు సైతం వెళ్లొచ్చాడని డీఎస్పీ తెలిపారు. పూర్తిస్థాయి విచారణ తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో మల్యాల సిఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టులో కూనంనేని గెలుపుపై సుజాతనగర్ సెంటర్లో మిన్నంటిన సంబరాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 9 మనవార్త ప్రతినిధి**

సుజాతనగర్ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలంగాణ హైకోర్టులో కేసు గెలవడంపై సుజాతనగర్ మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సంబరాలు మిన్నంటాయి

కొంతమంది కావాలని దురుద్దేశంతో వేసిన అనర్హత పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు డిస్మిస్ చేసింది ప్రజాక్షేత్రంలోనైనా గౌరవ న్యాయస్థానంలోనైనా కూనంనేని దే గెలుపు అంటూ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సుజాతనగర్ మండల కేంద్రంలో సిపిఐ నాయకులు సానుభూతిపరులు సుజాతనగర్ మండల కేంద్రానికి భారీ ఎత్తున తరలివచ్చి మెయిన్ సెంటర్లో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాములు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ రైతు సంఘం మండల అధ్యక్షులు తాళ్లూరి ధర్మారావు సిపిఐ నాయకులు బొడ్డు కేశరావు మూడు గణేష్ లావుడియా గోపి చౌహాన్ దండు సురేష్ గడ్డం రాజేందర్ నవీన్ మండే నాగేశ్వరరావు కుమారి నాగేశ్వరరావు సిపిఐ నాయకులు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలంటూ ఎంపీడీవో భవనం ఎక్కి నిరసన వ్యక్తం చేసిన



**బిజెపి శ్రేణులు**
**చిన్న శంకరంపేట**
**జూన్ 9(మన వార్త ప్రతినిధి నరేందర్)**

ఆరు గ్యారంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మండిపడ్డారు.మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంపై ఎక్కి బీజేపీ శ్రేణులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ నిరసనకు దిగారు.ముందుగా మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసనకు దిగిన బిజెపి శ్రేణులను పోలీసులు అడ్డుకోగా బిజెపి నాయకులు కార్యాలయం పైకివెళ్ళి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు. కార్యాలయం ముందు నిరసన నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ శ్రేణులు ఒకసారిగా భవనం పైకి వెళ్లడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందించాలి కానీ కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలికిన వారికి అందించడం ఎంతవరకు సమంజసమని ఘాటుగా విమర్శించారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లు కూలే దశకు చేరినప్పటికీ ఇప్పటి ప్రభుత్వం వాటిని అర్హులకు అందించకపోవడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో టైంపాస్ ప్రభుత్వం కొనసాగుతుందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కాంగ్రెస్ కమిటీ లాగా ఉందని, 420 హామీలు ఆరు గ్యారెంటీలు నెరవేర్చదాక వదిలిపెట్టేది లేదని, నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇల్లు అందించాలని, వారన్నారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు వదిలిపెట్టిది లేదని బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడం జరుగుతుందని, పేదల పక్షాన పోరాడి పేదలకు న్యాయం చేసే వరకు ఊరుకునేది లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మండల అధ్యక్షులు పోగుల రాజు, మల్లారెడ్డి, సక్రు నాయక్,నరేందర్ రెడ్డి, నిద్రబోయిన స్వామి,ఆకుల రాజు,సురేష్ గౌడ్, రవి, మహేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల, లావణ్య, శివలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు,


## ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలని చేర్పించాలి..



**ఇల్లంతకుంట జూన్ 09 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా దాచారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం రోజున గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ బాల రాజు మాట్లాడుతూ ప్రజల సహకారం ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో నే పిల్లలను చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను బోధిస్తున్నారని మండలంలోని మొదటి స్థానంలో దాచారం స్కూల్ ఉందని అన్నారు. ప్రైవేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలు మిన్న పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని తెలిపారు,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని తల్లిదండ్రులు పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బోధన సక్రమంగా ఉ ంటుందని పిల్లలకు అల్పాహారంతో పాటు పౌష్టికాహారమైన మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని బడిబాట బంగారు బాటగా ఉచిత విద్యను అందిస్తున్నారని పుస్తకాలు నోట్ పుస్తకాలను స్కూల్ యూనిఫార్మ్ ను ప్రభుత్వం అందిస్తుందని పిల్లల బంగారు భవిష్యత్తుకు ఏకైక మార్గం ప్రభుత్వ పాఠశాలలే అని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి సార్ మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్ సర్ సురేష్ సార్ శ్రీనివాస్ సార్ రమేష్ సార్ స్వప్న మేడం దావీద్ సర్,మాజీ సర్పంచ్ ఎంపీటీసీ చెప్పాల గంగాధర్ తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కి వినతిపత్రం అందజేత



**వేములవాడ , జూన్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఎంఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పుట్టగొడుగుల్లా అనుమతి లేకుండా వెలిసిన పాఠశాల లపై వెంటనే చర్యలు తీసుకోవాలి బోర్డులను కూడా రిమూవ్ చేయాలి ఒక స్కూల్ పేరైతే ఇంకో స్కూల్ పేరుపై నడుపుకుంటున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ని కోరడం జరిగింది షిఫ్టింగ్ పర్మిషన్ లేకున్నా. బోర్డులను ఏర్పాటుచేసి విద్యనే వ్యాపారంగా మార్చుకున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేకూర్చగలరని. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మొగిలి కరుణాకర్ మండల అధ్యక్షులు పార్వతి మహేష్, బండారు గవస్కర్ తదితరులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## కరోనా మృతుని కుటుంబానికి రూ:15 లక్షలు ఎక్స్ గ్రేషియో చెక్కును అందజేసిన

## సింగరేణి సివిల్ అధికారులు,గుర్తింపు, ప్రాతినిధ్య సంఘ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 9 (మనవార్త ప్రతినిధి )**

కోవిద్ - 19 లో కొత్తగూడెం కార్పొరేట్ రైటర్ బస్తీలో కరోనా బారిన పడి సివిల్ విభాగం కాంట్రాక్ట్ కార్మికుడు కొదురుపాక శ్రీనివాస్ మరణించగా,వారి కుటుంబ సభ్యులు శ్రీమతి పొదురుపాక రాజకుమారి మరియు వారి కుమారుడికి సోమవారం నాడు కార్పొరేట్ సివిల్ కార్యాలయం వద్ద సివిల్ డీజీఎం శ్రీ.పి రాజశేఖర్ గారు,గుర్తింపు కార్మిక సంఘం- ఏఐటియుసిబ్రాంచ్ సెక్రటరీ ఎస్వీ రమణమూర్తి, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టఫర్ గార్ల చేతుల మీదుగా రూ 15 లక్షల ఎక్స్ గ్రేషియో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సివిల్ పిట్ సెక్రటరీ జే రమేష్, ఐ ఎన్ టి యు సినాయకులు పీతాంబరం, శ్రీనివాస్,ఆఫీస్ స్టాఫ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా యొక్క భూమి హద్దులను చూపించి మమ్ములను కాపాడాలని

## ఎమ్మార్వో కార్యాలయం ముందు అనంతారం గ్రామ రైతులు ధర్నా



**ఇల్లంతకుంట జూన్ 09 (మన వార్తా ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన పేద రైతులు సోమవారం రోజున ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ ఆ పట్టా భూములు మావే తాత ముత్తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్నాం,గ్రామ శివారులోని 606,605,92/3,483 ఈ సర్వే నెంబర్ లో గల భూమిని డెబ్బై ఏళ్ళ క్రితం నుండి సాగు చేసుకుంటున్న భూమిని అటవీ శాఖ అధికారులు వచ్చి పంటను సాగు చేయకుండా అడ్డుకుంటున్నారు ఎందుకు మమ్ములను ఇబ్బందికి గురి చేస్తున్నారు అని అడగగా ఈ భూములు ప్రభుత్వనివి అని వాటికీ సరిహద్దులు నియమిచాలి అని ప్రయత్నం చేస్తున్నారు. మా యొక్క తాతల కాలం నుండి వచ్చిన ఇట్టి భూమి పాస్ బుక్కులు చూపించిన పట్టించుకోవడం లేదు అని ఇట్టి విషయం పై మండల ఎమ్మార్వో కు రెండు సంవత్సరాల క్రితం నుండి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ అధికారులకు 10-4-2025 రోజునా వినతిపత్రం అందించిన రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికి కూడ స్పందించడం లేదు అన్నారు. ఇట్టి విషయం పై ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు,మండల సర్వయర్ ఇద్దరు సమన్వయం తో కలిసి పట్టా భూములకు,ప్రభుత్వ భూములకు హద్దులు నియమించాలి అని అన్నారు. ఎమ్మార్వో అందుబాటులో లేకపోవడం వలన ఇట్టి విషయంపై అందుబాటులో ఉన్న డిప్యూటీ తహసిల్దార్ ఎమ్మార్వో వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా ఎమ్మార్వో అటవీశాఖ అధికారులతో నిర్ణయించిన తర్వాత మీ భూములు మీరు చేసుకోవచ్చు అనడం వలన రైతులు ధర్నా విరమించారు. లేని పక్షం లో రానున్న రోజుల్లో తీవ్ర ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ రైతులు అక్కెం ఎల్లయ్య, చొప్పరి,ఎల్లయ్య, ఆకుల ప్రభాకర్,దారవేణి నరేందర్,గండికోట తిరుపతి,గరిగే మీనయ్య,అక్కెం రాజకుమార్,మల్యాల మల్లేశం,జక్కుల స్వామి,జక్కుల రాములు,అక్కెం మల్లేశం,దాసరి నర్సవ్వ,అక్కెం దేవయ్య, రాగుల రాము,గరిగే హరీష్,మల్యాల పర్శరాములు,గ్రామస్థులు,రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎంపీడీవో ఆనంద్



**నార్సింగి జూన్ 9**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లానార్సింగ్ మండలం శేరిపల్లి గ్రామంలో 23 మంది లబ్ధిదారులకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను ఎంపీడీవో ఆనంద్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్,లు అందజేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఆనంద్ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ముగ్గురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా క్లోజింగ్ కాఫీలు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మిగిలిన వారికి ఈరోజు ప్రొసిడింగ్ కాపీలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు, 60 గజాలు మించకుండా ఇంటి నిర్మాణం చేసుకోవాలని 60 గజాల పైన కట్టుకుంటే పేమెంట్ రాదని అకౌంట్ జిరాక్స్ కార్యదర్శికి ఇవ్వాలని ప్రతి సోమవారం డబ్బులు ఇవ్వడం జరుగుతుందని, లబ్ధిదారులు తొందరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి, శేరిపల్లి గ్రామంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని, ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని, ఇల్లు మంజూరు కానీ వారు అధైర్య పడవద్దని కొద్దిరోజుల్లో మరికొన్ని ఇల్లు మంజూరు అవుతాయని వారు తెలిపారు పంచాయతీ కార్యదర్శి ఏఈ గారు కలిసి ముగ్గు వేయడం జరుగుతుందని దాన్నిబట్టి ఇల్లు నిర్మించాలని వారన్నారు, మన నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, మన గ్రామానికి 23 ఇండ్లు రావడం సంతోషమని రాబోయే రోజుల్లో మరిన్ని ఇండ్లు తీసుకొచ్చి అందరికీ ఇల్లు వచ్చేలా కృషి చేస్తామన్నారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా మన గ్రామానికి ఒక్క ఇల్లు కూడా రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఇల్లు రావడం జరిగిందని వారు తెలిపారు గతంలో ఇందిరమ్మ ప్రధానిగా ఉన్నప్పుడు శేరిపల్లిలో ఇందిరమ్మ కాలనీ ద్వారా చాలామందికి ఇల్లు ఇవ్వడం జరిగిందని వారన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గజవెల్లి చంద్రకళ, శ్రీరామ్ చంద్రకళ, చెప్యాల బాలాజీ, నర్సింలు గౌడ్,నవీన్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తాళ్ల కృష్ణ గౌడ్, డాక్టర్ లక్ష్మీ నర్సింలు, గ్రామ అధ్యక్షులు శ్రీరామ్ భరత్, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు తాళ్ల స్వప్న, ఉపాధ్యక్షులు వెంకటి, ప్రధాన కార్యదర్శి చిన్నబాబు, శ్రీరామ్ మల్లేష్, బాలకృష్ణ, సత్యనారాయణ పోతన్ శ్రీనివాస్ చెప్యాల వెంకటేష్, మంగలి రాములు తదితరులు పాల్గొన్నారు

## జయవరం లో ఘనంగా చత్రపతి శివాజీ పట్టాభిషేక మహోత్సవం...



**వేములవాడ జూన్ 09 ( మన వార్త ప్రవీణ్ )**

వేములవాడ రూరల్ మండలంలోని జయవరం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజు పట్టాభిషేక దినోత్సవాన్ని హిందూ సామ్రాజ్య దినోత్సవంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పుష్పమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. ప్రధాన అతిథిగా పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ, "1674 సంవత్సరం జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి రోజున రాయఘడ్ కోటలో వేదఘోషల మధ్య శివాజీ మహారాజు 'చత్రపతి' బిరుదుతో పట్టాభిషిక్తుడయ్యారు అన్నారు. తన పాలనలో మతమార్పిడులను, గో హత్యలను అడ్డుకుని హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, ప్రజలను రక్షించిన ఘనత శివాజీకి చెందింది. ఆయన పాలన ఆదర్శంగా నిలిచి, హిందూ సామ్రాజ్య స్థాపనకు ప్రేరణ ఇచ్చింది. అందువల్ల ఆయన పట్టాభిషేక దినోత్సవాన్ని 'హిందూ సామ్రాజ్య దినోత్సవంగా' పరిగణించి జరుపుకుంటున్నాం" అని చెప్పారు. ఈ వేడుకలో విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజు జీవిత విశేషాలను స్మరించుకున్నారు. కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించిన నిర్వాహకులను సభికులు అభినందించారు.

## ఎల్లావుల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, వధు వరులను ఆశీర్వదించిన..



**-హేమచంద్రపురం గ్రామ పెద్దలు. ఎల్లావుల పాపారావు యాదవ్ తారాల మహేష్ యాదవ్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 9 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. హేమచంద్రపురం గ్రామపంచాయతీలో. ఎల్లావుల గోపాల్ యాదవ్ %ఉ% లక్ష్మి దంపతుల కుమారుడైన. ఎల్లావుల పృధ్వి దుర్గ వీరి వివాహ మహోత్సవంలో పాల్గొని. నూతన వధూవరులను ఆశీర్వదించిన. హేమచంద్రపురం పెద్దలు. ఎల్లావులో పాపారావు యాదవ్. వీరిరువురు సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవాది దేవుని ప్రార్థిస్తున్నాను. ఈ యొక్క కార్యక్రమంలో. తెలంగాణ పత్రిక ఆర్సి రిపోర్టర్ కొప్పల రమేష్ మహారాజ్. మాగం నరేష్ యాదవ్. ఎల్లావుల కృష్ణమూర్తి యాదవ్. యూత్ నాయకులు. తరాలు మహేష్ యాదవ్. సాయి తదితరులు పాల్గొన్నారు.

.

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి,పనులు ప్రారంభించిన బిజెపి నాయకులు



**ఇల్లంతకుంట జూన్ 09 (మన వార్త ప్రతినిధి):** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద (ఎన్ఆర్ఈజీఎస్) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి 1 కోటి 30 లక్షల రూపాయలు నిధులను కేటాయించారు.అందులో భాగంగా సోమవారం రోజున ఆరెపల్లి గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి బూత్ అధ్యక్షులు గడ్డం కొండల్ రెడ్డి ఆధ్వర్యం లో భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథిగా భూమళ్ళ అనిల్ కుమార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చింతలపల్లి తిరుపతిరెడ్డి,మండల నాయకులు గోజగాని శంకరరావు,చింతలపల్లి మోహన్ రెడ్డి,బూత్ కార్యదర్శి మరిజ రమేష్,యాద సంపత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సందర్శించిన ఆర్. డి. ఓ జయ చంద్రా రెడ్డి



**–డివిజన్ లో 2183 దరఖాస్తులు..**

**తూప్రాన్, జూన్ 9 (మన వార్త ప్రతినిధి. వి. ఆంజనేయులు గౌడ్)**తూప్రాన్ మండలం లోని కిష్టపూర్, వెంకటాయపల్లీ గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను తూప్రాన్ ఆర్. డి. ఓ సోమవారం సందర్శించారు. ఇప్పటి వరకు తూప్రాన్ డివిజన్ లో 2182 దరఖాస్తులు వచ్చాయని దీనిలో సాదాబైనామ మరియు %ూూ% దరఖాస్తులే అధికంగా ఉన్నాయని ఆర్డిఓ తెలిపారు. భూ సమస్యల యొక్క దరఖాస్తు ను పరిశీలించి, సదస్సు నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు వాటిని పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు.సదస్సులో వచ్చే సాదబైనామా మరియు %ూూ% దరఖాస్తులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సూచనల మేరకు పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు. కాస్తు (ఫిజికల్ పోజిషన్ ) లో ఏదైనా తగాదాలు ఉంటే సివిల్ కోర్టు ను రైతులు ఆశ్రయించాలని, ఆర్. డి. ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మ్యాన్ హెూల్ ను మూసివేయించిన మాజీ ఎంపిటిసీ



**ఇల్లంతకుంట జూన్ 09 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలకేంద్రంలోని గాంధీ,మసీద్ మధ్య రోడ్డు పక్కన మ్యాన్ హెూల్ తెరుచుకొని ఉండి,నిత్యం పాదాచారులకు,వాహనాలకు అడ్డంకిగా మారడంతో ఇది గమనించిన మాజీ ఎంపిటిసీ కోహెడ భాస్కర్ సోమవారం రోజున మానవత దృక్పథంతో తన సొంత ఖర్చులతో మ్యాన్ హెూల్ ని ముసి వేయించారు.ఈ కార్యక్రమంలో హరిప్రియ,శ్రీకాంత్,పంజాల సతీష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి



**–సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**–ప్రజావాణి కార్యక్రమం ద్వారా 41 దరఖాస్తుల స్వీకరణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వివిధ ప్రాంతాల ప్రజల సమస్యల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమ వారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 41 అర్జీలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలసి స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 28 , జిల్లా పరిషత్ 4 , మున్సిపాలిటీ 3 , జిల్లా పంచాయతీ శాఖ 2 , హౌసింగ్ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ , పశు వైద్య శాఖ , ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్తు అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**–ఎంపి సురేశ్ కుమార్ షెట్కార్ ఆదేశం..**

**జహీరాబాద్, జూన్ 9 (మన వార్త):** రానున్నది వర్షాకాలం సందర్భంగా విద్యుత్తు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ ఎంపి సురేశ్ కుమార్ షెట్కార్ విద్యుత్తు అధికారులను ఆదేశించారు. సోమవారం జహీరాబాద్ ఎంపి క్యాంపు కార్యాలయంలో సురేశ్ కుమార్ షెట్కార్ విద్యుత్తు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఎంపి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, నియోజకవర్గం లోని విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించు కోవాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యుత్తు సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. వచ్చే మూడు నెలల తర్వాత నిర్వహించే సమీక్ష సమావేశం నాటికి నేటి సమావేశంలో చర్చించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి వహించి పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ కామేష్, ఎస్ఈ శ్రీనాథ్, విద్యుత్తు అధికారులు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్ది లింగయ్య స్వామి, నర్సింహా రెడ్డి, మక్సూద్, అశోక్ కుమార్, నరేష్ గౌడ్, శుక్లవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 31 మందికి 31,000/- వేల రూపాయల జరిమానా



**గజ్వేల్ జూన్ 09 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 31, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 31 మందికి ? 31,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూమద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీటౌన్ సిఐ శివప్రసాద్ ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 9 (మనవార్త ప్రతినిధి)**

జూన్ 2వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ గారిని ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించినందుకుగాను ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఈ అవార్డును దక్కించుకోవడం జరిగింది.పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు,గౌరవం లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కూడా పాల్గొన్నారు.

## వన మహోత్సవం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి



**–జిల్లాలో 20.531లక్షలు మొక్కలు నాటాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**


వన మహోత్సవాన్ని అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం రోజు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో డి ఎఫ్ ఓ పద్మజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 20.531లక్షలు మొక్కలు నాటాలన్నారు. మొత్తం మొక్కలు నాటెందుకు సిద్ధం చేశారని తెలిపారు. డి ఆర్ డి ఏ , అటవీ , అగ్రికల్చర్ , హార్టికల్చర్ , జిల్లా పంచాయతీ , ఇరిగేషన్ , ఆర్ అండ్ బీ , మున్సిపాలిటీ అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తమకిచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ వారు ఈత వనాలను స్థలాలలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా మండలాల వారీగా ఒక రోజు పెద్ద మొత్తంలో మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సరిపడే స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం మొదలైనందున జూలై లోపే మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని తెలిపారు. ప్రజలకు ఉ పయోగపడే లాంటి మొక్కలను నాటేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొక్కలు నాటిన రోజు నుండి చెట్లకి నీళ్లు పొసేందుకు పాదులు చేయాలనీ , ఎరువు వేయాలని , ప్రతిరోజు నీళ్లు పెట్టాలని , మొక్కలకి చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు కురుస్తున్నప్పుడు మొక్కలు నాటాలని అన్నారు.జిల్లాలోని అన్ని మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి , ఆ ప్రదేశాలు టీ జీ ఎఫ్ ఎం ఐ ఎస్ వెబ్సైట్ లో జియో-కోఆర్డినేట్ లతో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , సీఈఓ శోభారాణి , డి ఆర్ డి ఓ నాగిరెడ్డి , జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలబాలికలకు టెస్ట్ ఆవేలబుల్ పాఠశాల నందు ప్రవేశాలకై దరఖాస్తులు స్వీకరణ

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గిరిజన బాల/బాలికలకు టెస్ట్ ఆవేలబుల్ పాఠశాల నందు ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి 2025-26 విద్యాసంవత్సరమునకు గిరిజన బాలబాలికలకు టెస్ట్ ఆవేలబుల్ స్కూల్ లో ప్రవేశించుటకు గాను (9) సీట్లు ప్రభుత్వము నుండి కేటాయించబడినది అందులో 3వ తరగతిలో బాల/బాలికలకు (5) సీట్లు , 5వ తరగతిలో బాల/బాలికలకు (3) సీట్లు మరియు 8వ తరగతిలో బాలురకు (1)సీటు కేటాయించడం జరిగింది. దరఖాస్తు ఫారములు ఉచితముగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం , జిల్లా కలెక్టర్ కార్యాలయము రాయిగిరి లో పొంది పూర్తి చేసిన దరఖాస్తులను చివరి తేదీ: 17.06.2025 సా: 5.00 గం.ల లోగా కార్యాలయంలో సమర్పించి రశీదు పొందగలరు. దరఖాస్తు తో పాటు జత పరుచవలసిన ధృవీకరణ పత్రములు కుల , ఆదాయ ధృవీకరణ పత్రము వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/- పట్టణ ప్రాంతాల వారికి రూ.2,00,000/- లకు మించి వుండరాదు , ఆధర్ కార్డు , రేషన్ కార్డు , ప్రస్తుతము చదువుచున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికేట్ మరియు (2) లేటెస్ట్ పాస్ పోర్టు సైజ్ ఫోటోలు , గజిటెడ్ అధికారి సంతకముతో జత పరుచావలేయును. ఆసక్తి గల గిరిజన బాలుర /బాలికలు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోగలరని కొరనైనది..గడువు తదుపరి అందిన దరఖాస్తులు స్వీకరించబడవు. సమాచారము కొరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంను సంప్రదించగలరు ఫోన్ నెంబర్ 9849704132 సంప్రదించగలరని తెలిపారు.

## అప్పుల బాధతో ఆర్ఎంపి వైద్యుడి ఆత్మహత్య



**తూప్రాన్, జూన్ 9 (మన వార్త ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)** అప్పుల బాధ భరించలేక ఆర్ఎంపి వైద్యుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం చేగుంట మండలం పోతనపల్లికి చెందిన బర్రె మహేష్ తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా ఆర్ఎంపీ వైద్యుడుగా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా తెలిసిన వారి దగ్గర సుమారు 13 లక్షల మేరకు అప్పులు చేసినట్లు తెలిపారు. అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో కలత చెంది తమ వ్యవసాయ పొలం వద్ద పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. కుటుంబీకులు గమనించి గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రక్తదానం చేయడంలోనే ఆనందం బండారి చందర్ కుమార్



**మల్యాల, జూన్ 09(మన వార్త ప్రతినిధి )**

రక్తదానం చేయడమే తన హాబీగా మలుచుకున్నాడా యువకుడు. ఇప్పటివరకు ఎనిమిది సార్లు తన రక్తాన్ని దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు మల్యాలకు చెందిన యువకుడు బండారి చందన్ కుమార్. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే తనకు ఆనందం ఉ ందంటున్నాడు ఎవరికి రక్తం అవసరం ఉన్న, అది ఏ సమయంలోనైనా తక్షణమే స్పందించి తన రక్తాన్ని దానం చేస్తాడు. ఈ సందర్భంగా సోమవారం జగిత్యాలలోని ఓ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న జల అనే మహిళకు రక్తం అవసరం కావడంతో, మల్యాల బ్లడ్ డోనర్స్ ద్వారా సమాచారం అందుకున్న బండారి చందన్ కుమార్ స్వచ్ఛందంగా వెంటనే స్పందించి ఆ మహిళకు రక్తదానం చేసి ఆదుకున్నాడు. దీంతో ఆ యువకుడిని మల్యాల బ్లడ్ డోనర్స్ వారితో పాటు, పలువురు స్నేహితులు అభినందించారు.

## గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా భగవాన్ బీర్స ముండా వర్ధంతి



**వెంకటాపురం జూన్ 9 మనవార్త**
గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో వెంకటాపురం మండలం కొమరం భీం కాలనిలో బీర్స ముండా 125 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ 19వ శతాబ్దానికి చెందిన ఒక ప్రముఖ వనవాసీ ప్రజా నాయకుడు ఆయన నేతృత్వంలో 19వ శాతాబ్దంలో చివరి సంవత్సరాల్లో ఉల్గులాన్ అనే పేరుతో ఒక గొప్ప ఉద్యమం నడిపించారనీ తెలిపారు.ముండా జనజాతి వారు బిర్సాను సాక్షాత్ భగవత్స్వరూపంగా భావిస్తారని గుర్తుచేశారు.సుగుణా ముండా, కర్మీ హాతుల కుమారుడైన బిర్సా, 1875 నవంబర్ 18వ తేదీన ఝార?ండ్ రాష్ట్రం రాంచీలో ఉలీహతు గ్రామంలో జన్మించారు.సాల్గా గ్రామంలో ప్రాధమిక విద్య తర్వాత ఆయన ఛైబాసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుకున్నారనీ,ఆయన ఆ సమయంలో ఎప్పుడూ బ్రిటిష్ పాలకుల అరాచకం వల్ల తన సమాజం ఎదుర్కొంటున్న దుస్థితి గురించి ఆలోచించేవారనీ అన్నారు.ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ప్రసంగిస్తూ ముండా జనజాతివారిని ఆంగ్లేయుల నుంచి విముక్తి చేసేందుకు ఒక ఉద్యమానికి నేతృత్వం వహించారని,కాలేజీలో, స్కూల్ లో జరిగే వక్తృత్వం, చర్చా కార్యక్రమాల్లో ఆయన ఎప్పుడూ వనవాసీల నీరు, అడవి, భూమి హక్కుల గురించి ఎంతో గట్టిగా వాదించేవారని తెలిపారు. ఆయన నేతృత్వంలో అనేక ఉద్యమాలు చేస్తూ 1900 జూన్ 9వ తేదీన బిర్సా తుది శ్వాస విడిచారని అన్నారు.ఆ విధంగా ఒక విప్లవాత్మకమైన జీవితం ముగిసిపోయింది. బిర్సా చేసిన పోరాటం వల్ల 1908లో చోటా నాగపూర్ కౌలు చట్టం అమల్లోకి వచ్చింది.నీరు,అడవి,భూమి పైన వారసత్వ హక్కుల పరిరక్షణ కోసం ప్రారంభమైన పోరాటాలు ఒక దాని తర్వాత ఒకటి కొనసాగుతూనే ఉన్నాయి. ఆయన స్ఫూర్తితో ఈనాడు ఆదివాసి సమాజ ఉద్యమ బాట పట్టాల్సి ఉంటుందని చట్టాలు జీవోల అమలుకై పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జీఎస్పి కార్యకర్తలు పర్శిక బాబూరావు,పూనెం కృష్ణ కొమరం భీం కాలని ఆదివాసులు పాల్గొన్నారు.

## నేటి నుండి 12వ తేది వరకు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ వార్షికోత్సవాలు



**చేగుంట జూన్ 9 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
ఈనెల పదవ తేదీ నుండి 12వ తేదీ వరకు చేగుంట పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ 20వ వార్షికోత్సవాలకు దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబ్ చేశారు, మొదటిరోజు 108 కళాశాలతో స్థానిక హనుమాన్ దేవాలయం నుండి కన్యకాపరమేశ్వరి దేవాలయం వరకు 108 కళాశాలతో ఊరేగింపు నిర్వహించి 108 లీటర్ల పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు 11వ తేదీ ఆవహిత దేవత పూజ, ఏకదశ రుద్రభిషేకం, సామూహిక కుంకుమార్చన, అమ్మవారికి ఒడిబియ్యం, 12వ తేదీ చివరి రోజు అమ్మవారికి చెప్పన్న భోగ నివేదన, వడమాల అలంకారము, తమలపాకులు అలంకారం, నగరేశ్వర స్వామి కళ్యాణం, ఆంజనేయ మంత్ర హెూమంలో నిర్వహించడం జరుగుతుందని దేవాలయ పూజారి గోవిందు త్రిపాఠి తెలిపారు,ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తొడుపునూరి నగేష్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు 108 కళాశాలతో స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం నుండి వాసవి మాత దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని అనంతరం 108 లీటర్ల పంచామృతలతో అమ్మవారికి అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు, మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోడుకునూరి నగేష్ తో పాటు ప్రధాన కార్యదర్శి ఆయిత రఘు రాములు, ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, కమిటీ సభ్యులు బాలేశం, నాగభూషణం, హనుమయ్య, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు కళ్యాణ లక్ష్మీ షాధి

## ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మీ , షాదీ ముబారక్ , ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సోమవారం రోజు పంపిణీ చేసారు. యాదగిరిగుట్ట మండలం , పట్టణంలో కలిపి మొత్తం 173 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను , 490 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను బీర్ల అయిలయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు , అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై పట్టాలను పొందారు.

## మొలంగూర్ బడి బాటలో ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం

**శంకరపట్నం:జూన్09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడి బాట కార్యక్రమంలో వినూత్న ప్రచారం చేశారు. మొలంగూర్ గ్రామంతో పాటు అనుబంధ గ్రామాలైన నల్ల వెంకయ్యపల్లి, గుడాటిపల్లి గ్రామాలలో కార్పొరేట్ తరహాలో ఇంటింటికి ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు.గ్రామంలో ఆటో ట్రాలీకి బ్యానర్ కట్టి విద్య బోధన గురించి వివరిస్తూ గ్రామస్తులను భాగస్వాములను చేశారు. గ్రామంలోని 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా మొలంగూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేరలని కోరారు. తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియంలో విద్య బోధన చేస్తామని ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు దేశ్ ముఖ్,బాబు,శారద, సునీత,ఆదిలక్ష్మి,సరిత,లక్ష్మి సుమలత,సీఆర్పీ మహేష్, వివోఏలు జహీదా,జరీనా అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## కోటి మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ %ద% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్ , సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన , ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్య మంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని , చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని , దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణంలో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీ.ఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళల చే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని , ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని , వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని , నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు , స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , సి ఈ ఓ శోభా రాణి , భువనగిరి ఆర్డిఓ కృష్ణా రెడ్డి , డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అల్వాల్ మీడియా సమావేశంలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 9 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** :
మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానం అనేక రైల్వే లైన్లకు ఆఫీసులకు నిలయం జిహెచ్ఎంసి పరిధిలో రైల్వే లైన్లు అన్ని బయట ఉన్నాయి కానీ స్టేషన్లన్నీ ఇక్కడే ఉంటాయి.మొట్టమొదట ఎంపీ అయిన తర్వాత ఈ రైల్వే సమస్యల మీద ఒకటి రెండుసార్లు జిఎం తో మీటింగ్ పెట్టుకొని ఆ తరువాత రైల్వే కేంద్ర మంత్రివర్యులతో రైల్వే బోర్డు చైర్మన్ తో రివ్యూ మీటింగ్ పెట్టి,పార్లమెంట్లో కూడా ఈ అంశాలన్నీ లేవనెత్తి అన్ని సమస్యలు ప్రస్తావించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వంతో కోఆర్డినేషన్ కుదిరేది కాదు వారి కాంట్రి బ్యూషన్ మీరు ఎక్స్పెక్ట్ చేయొద్దు అని చెప్పిన నాడు రైల్వే మంత్రి 100% రైల్వే డిపార్ట్మెంట్ ఖర్చు చేస్తుందని ఆదేశాన్ని ఇచ్చారు.డిఆర్ఎం.సికింద్రాబాద్ డి ఆర్ ఎం.హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వ రైల్వే అధికారులు మా ప్రజా ప్రతినిధులతో మీటింగ్ పెట్టాం.తుర్కపల్లి దగ్గర రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు శాంక్షన్ చేసింది మిగిలినవన్నీ కూడా మీరే పే చేసుకోవాలని చెప్పారు. రైల్వే మంత్రితో మీటింగ్ పెట్టి కొన్ని శాంక్షన్ తెచ్చాము.బొల్లారం రైల్వే స్టేషన్ పక్కన 1996 లో ఆర్ఓబి సాంక్షన్ అయ్యింది 36 లక్షలు రూపాయలు కంపెన్సేషన్ కూడా ఇచ్చారు.30 ఏళ్ల అయినా కూడా అక్కడ నిర్మాణం కాలేదు. బొల్లారం రైల్వే స్టేషన్ దగ్గర త్వరలోనే ఆర్ యు బి నిర్మించబోతున్నాం.జనప్రియ సిగ్నల్ దగ్గర అండర్పాస్ ను 6.06 కోట్లతోనిర్మించబోతున్నాం. మేడ్చల్ లో ఒక ఆర్ యు బి మేము రాకముందే నిర్మాణంలో ఉంది కానీ అది చాలా చిన్నదిగా ఉంది దానికి అదనపు నిధులు ఇచ్చి పొడిగిస్తున్నాం.గౌడవెల్లి దగ్గర ఒక సింగిల్ లేన్ ఆర్ యు బి ఆల్రెడీ సాంక్షన్ అయ్యింది, దాన్ని కూడా అదనపు డబ్బులు ఇప్పించి లేన్ ఏర్పాటుచేయబోతున్నాం.గుండ్ల పోచంపల్లి దగ్గర కూడా గతంలో ఒక ఆర్ యు బి శాంక్షన్ అయింది కానీ ల్యాండ్ ఎక్కువైజేషన్ కాకపోవటం వల్ల దాన్ని ఎవరు పట్టించుకోలేదు. ఆ ల్యాండ్ కు రైల్వే ప్రభుత్వంతో డబ్బులు ఇప్పించి దాన్ని కూడా పూర్తి చేయబోతున్నాం.బేగంపేట, విమాన్ నగర్ లో 40 ఫీట్ల కాలువ సూరారం నుండి పైనుండి వస్తుంది, 40 ఫీట్లు పొడవున్న కాలువ ఇంకో పక్క నుంచి వస్తుంది.అవి రెండూ కలిసి ముందుకు పోవాలంటే 15 ఫీట్ల నుండి పోవాలి.అక్కడ ఆ స్ట్రక్చర్ అంతా గొట్టించి సమస్యను తీర్చాము ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం నేను సేవకున్ని, మీ సేవ చేస్తున్నానని చెప్తున్నారు కానీ, నేనే చేశానని ఎక్కడ చెప్పిన సందర్భాలు లేవని ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మల్లారెడ్డి,చింతల మాణిక్య రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, మహిపాల్ రెడ్డి, గోపు రమణారెడ్డి, దండుగుల వెంకటేష్, శ్రీకాంత్ గౌడ్, అజయ్ రెడ్డి, మోయి సుజాత, కరుణశ్రీ, పద్మిని, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 12న పండగ వాతావరణంలో పాఠశాలల పున ప్రారంభం చేయాలి




**ములుగు జూన్ 9 మనవార్త**
నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క, సి.ఎస్ కే. రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు.మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాల్లో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు.పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.అంగన్వాడీలను బలోపేతం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ విద్యా సంవత్సరంలో అంగన్వాడీలను ప్రారంభించాలని అన్నారు. తల్లిదండ్రులను ఆహ్వానించాలని తెలిపారు.110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు.నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల కుట్టు పనులు చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న కుట్టు పనులు వేగంగా పూర్తవుతున్నాయని అన్నారు. నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరీశుని దివ్య విమాన రథోత్సవం..



**–పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం..**
**–శోభాయమానంగా వెంకన్న స్వామి తిరి వీధి ఉత్సవ సేవ..**
**–స్వర్ణగిరిలో 2900 మంది భక్తులు అన్న ప్రసాద స్వీకరణ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2900 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం స్వర్ణగిరీశున్ని దివ్య విమాన రథోత్సవం భక్తుల గోవింద నామాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# నేడు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



**శంకరపట్నం:జూన్09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ శాసనసభ్యులు,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈరోజు ఉదయం 11 గంటలకు అల్గునూర్ లోని ఉన్నతి కన్వెన్షన్ లో జన్మదిన వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపింది. వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ అధ్యక్షులు,అనుబంధ సంఘాలు నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, పార్టీశ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోరింది.

## పంటల మార్పిడితో చీడపీడలను తగ్గించవచ్చు–నర్సంపల్లి లో వ్యవసాయ శాస్త్రవేత్తలవెల్లడి



**తూప్రాన్, జూన్ 9 (మన వార్తా ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామంలో రైతు ముంగిట్లోవ్యవసాయ శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ వరప్రసాద్, కీటక శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్, టీచింగ్ అసోసియేట్ డైరెక్టర్ సౌమ్యలు రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలను పరిశీలించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి నేలతల్లిని రైతులు కాపాడుకోవాలని సూచించారు. ప్రతిసారి ఒకే రకమైన పంటను వేయకుండా పంటలు మార్చే విధానాన్ని రైతులు అలవాటు చేసుకోవాలన్నారు. దీంతో చీడపీడలను అరికట్టేందుకు సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో గంగుమల్లు, ఏఈఓ సింధు, తాజా మాజీ సర్పంచ్ కత్తుల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు చింతల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మరియు వికాసిత్ క్రుషి సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలు

**గంభీరావుపేట , జూన్ 9: మన వార్త ప్రతినిధి.**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల మరియు కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో సోమవారం నాడు గంభీరావుపేట మండలం, గంభీరావుపేట గ్రామ రైతు వేదిక నందు శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయాధికారులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మరియు వికాసిత్ కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సుస్థిర వ్యవసాయంలో భాగంగా మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, యూరియా వాడకాన్ని ఎలా తగ్గించుకోవచ్చు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పచ్చి రొట్ట , పశువుల ఎరువు వాడకం, బిందు సేద్యం, రషీదులను ఎలా భద్రపరుకోవాలి వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమంను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా సోమవారం నాడు కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట, వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల శాస్త్రవేత్తలు %ය% వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గంభీరావుపేట గ్రామం లో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. అరుణ్ బాబు, డా.జి. ప్రియదర్శిని, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట నుండి డా. జి.ప్రభాకర్, డా. ఎమ్. మహేష్, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, ఉద్యానవన అధికారి సి. హెచ్. లోకేష్, వ్యవసాయ విస్తరణాధికారులు సాయితేజ, ప్రవీణ్, ముకుందరావు, ఆయిలపామ్ క్లస్టర్ ఇంచార్జి డి. హరీష్, మార్కెట్ డైరెక్టర్ కోటలింగం, వ్యవసాయ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు సిద్ధార్థ్ రెడ్డి, ప్రజ్ఞ , రైతులు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 9 (మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు మరియు కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు పిలుపుమేరకు పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి ల ఆధ్వర్యంలో ఈరోజు పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తాహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్, కాలేరు సింధుతపస్వి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతాంగానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టును సుమారు 18 వేల కోట్లతో నిర్మించి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగినదని, ఈయొక్క ప్రాజెక్టు పూర్తి అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లా, నల్గొండ జిల్లాలోని రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందుతుందని, భద్రాద్రి జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు నుండి మిగిలిన జిల్లాలకు సాగునీరు వెళ్లడానికి భద్రాద్రి జిల్లాలోని రైతులు భూములు ఇచ్చారని కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఖమ్మం జిల్లాలోని ముగ్గురికి మంత్రి పదవులు రావడంతో ఈ ముగ్గురు మంత్రులు భద్రాద్రి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకి తరలించుకుపోతున్నారని ఈ యొక్క సీతారామ ప్రాజెక్టు సాగునీరును భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి అందించిన తర్వాతనే మిగిలిన జిల్లాలకు ఇవ్వాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసనలు తెలియజేస్తామని హెచ్చరిస్తున్నాం. గత ఎన్నికలలో అధికారం చేజిక్కించుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ అలవి కానీ హామీలను 6 గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడం కాంగ్రెస్ పార్టీ మోసకారితనానికి నిదర్శనమని 6 గ్యారెంటీలలో ముఖ్యమైన 13 హామీలలో రైతు భరోసా 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు, వృద్ధులకు 4 వేల పెన్షన్, ఆరోగ్యశ్రీ 10 లక్షలు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలము మరియు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, మహిళలకు 2500 మహాలక్ష్మి పథకము, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఇవన్నీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో అమలు చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తక్షణమే పై హామీలను అమలు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం ధర్నాలు చేస్తూ, నిరసనలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ హామీలు అమలు చేసే వరకు పోరాటాలు చేస్తామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ, మండల నాయకులు జూపల్లి దుర్గాప్రసాద్, సంగ్లోత్ రంజిత్, మారూముల్ల కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, కొట్టే రవి, పూజల ప్రసాద్, ఆలకుంట శోభన్, కాలేరు అఖిల్ మహర్షి, తోట లోహిత్ సాయి, గంగాధరి పుల్లయ్య, రుక్మాంగాదర్, మహమ్మద్ ఆదిల్, శ్రీకాంత్, కడలి సత్యనారాయణ, ఆర్. వి రమణ, ధరిమెల్ల మురళీకృష్ణ, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలంగాణ హైకోర్టులో కేసు

## గెలవడంపై సుజాతనగర్ మండల కేంద్రంలోసిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సంబరాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 9 (మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలంగాణ హైకోర్టులో కేసు గెలవడంపై సుజాతనగర్ మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సంబరాలు మిన్నంటాయి కొంతమంది కావాలని దురుద్దేశంతో వేసిన అసత్య పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు డిస్మిస్ చేసింది ప్రజాక్షేత్రంలోనైనా గౌరవ న్యాయస్థానంలోనైనా కూనంనేని దే గెలుపు అంటూ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సుజాత మండల కేంద్రంలో సిపిఐ నాయకులు సానుభూతిపరులు సుజాతనగర్ మండల కేంద్రానికి భారీ ఎత్తున తరలివచ్చి మెయిన్ సెంటర్లో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాములు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ రైతు సంఘం మండల అధ్యక్షులు తాళ్లూరి ధర్మారావు సిపిఐ నాయకులు బొడ్డు కేశరావు మూడు గణేష్ లావుడియా గోపి చౌహాన్ దండు సురేష్ గద్దం రాజేందర్ నవీన్ మండే నాగేశ్వరరావు కుమారి నాగేశ్వరరావు సిపిఐ నాయకులు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల అధ్యక్షునిగా దోషల చంద్రం



**గంభీరావుపేట .జూన్ 9 మన వార్తా ప్రతినిధి.**

హైదరాబాదులో జాతీయ మాలల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సుధీర్ చేతుల మీదుగా జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా దోసల చంద్రం ను నియమించడం జరిగింది గత 20 సంవత్సరాల నుండి దళిత ఉద్యమాలు ఎన్నో కార్యక్రమాలు చేసిన ఘనత నేను నా దళిత జాతికి. చేసిన సేవలను గుర్తించి ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ముందడుగు వేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో దళిత ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపిస్తున్న దళితుల హక్కుల సాధన కోసం నిరంతరం కష్టపడుతున్న ఒక దళిత ఉద్యమకారుడుగా బాధ్యతగా నాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని జాతీయ మాలల ఐక్యవేదిక ఉద్యమం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాలలపై జరుగుతున్నటువంటి అన్యాయాలను అరాచకాల గురించి పోరాటం చేస్తూ ఉద్యమమే ఊపిరిగా ఉంటూ దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి నన్ను గుర్తించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సుధీర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# ఈ నెల 30 వరకు రేషన్ పంపిణీ..



**లి తహసీల్దార్ వెంకట్ రెడ్డి.**

**జమ్మికుంట, జూన్ 09( మన వార్త ప్రతినిధి):**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తెల్ల రేషన్ కార్డు కల్గిన లబ్ధిదారులకు ఈ నెల నుండి మూడు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఈ నెల 30వ తేదీ వరకు ఒకేసారి రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని జమ్మికుంట తాసిల్దార్ వెంకట్ రెడ్డి తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం కోటా రేషన్ దుకాణాల ద్వారా వైట్ రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు ఒకేసారి పొందవచ్చని సూచించారు. లబ్ధిదారులు అపోహలకు గురి కావద్దని, ఎలాంటి ఆందోళన చెందవద్దని చెప్పారు. ఈనెల 30 వరకు చౌక ధరల దుకాణాల డీలర్లకు మూడు నెలల బియ్యం కోటాను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు సకాలంలో బియ్యాన్ని తీసుకొని సహకరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దాచారం గ్రామంలో కూరగాయల మార్కెట్ ప్రారంభోత్సవం..



**ఇల్లంతకుంట జూన్ 09 (మన వార్త ప్రతినిధి ):**
ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలో సోమవారం రోజున గ్రామపంచాయతీ దగ్గర కూరగాయల మార్కెట్ ప్రారంభం చేయడం జరిగింది.రైతు పండించిన పంట తనే వినియోదారునికి అమ్ముకునే సౌలభ్యం ఉంటుంది ప్రతి సోమవారము దాచారం గ్రామంలో మార్కెట్ నిర్వహించడం జరుగుతుంది చుట్టుపక్కల గ్రామల రైతులు మీరు పండించిన కూరగాయ పంటలను అమ్ముకోగలరు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి వారికి అవసరమైనటువంటి కూరగాయలను నిత్యవసర సరుకులను కొనుగోలు చేశారు.

## బొగత జలపాతం ను సందర్శించి అందాలను అశ్వదించండి

**ములుగు జూన్ 9 మనవార్త**
వర్షాకాలం ప్రారంభం కావడంతో బొగత జలపాతం తెరిచే ఉన్నాయని, జలపాతలను సందర్శించి అందాలను అశ్వాదించాలని ములుగు జిల్లా అటవీ శాఖ జిల్లా అధికారి రాహుల్ కిసాన్ జాదవ్ పత్రిక ప్రకటనలో తెలిపారు.ఇంస్టాగ్రామ్,ట్విట్టర్,సోషల్ మీడియా లో అటవీ ప్రాంతాల్లో లోతుగా ఉన్న జలపాతలు పోస్ట్ చేస్తున్నారని,ఇలాంటి జలపాతలను పర్యాటకులు వెళ్లకుండా నిషేదించమని,స్థానిక గ్రామస్తులు పర్యాటకులను లోతుగా ఉన్న జలపాతలను సందర్శించాలని ప్రోత్సాహస్తున్నారని ఈ జలపాతలకు వెళ్ళు మార్గము ప్రమాదాలు జరగవచ్చని, ఈ లాంటి జలపాతను సందర్శించడం అనుమతి లేదని బొగత జలపాతంను సందర్శించి ఆనందించాలని ఇతర జలపాతలను వెళ్లదాని అభ్యర్థించారు. ఈ సూచనలు పాటించని వారిపై తెలంగాణ రాష్ట్ర అటవీ చట్టం 1967లోని సెక్షన్ 20 కింద కేసు నమోదు చేయబడుతుందని పత్రిక ప్రకటనలో తెలిపారు.

## విద్యావాహిని ప్రచార రథం ప్రారంభింభం..




**జమ్మికుంట/ ఇళ్ళందకుంట, జూన్ 09( మన వార్త ప్రతినిధి):**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యావాహిని ప్రచార రథాన్ని ఇల్లందకుంట మండల విద్యాధికారి కే. రాములు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. గోపి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా మండల విద్యాధికారి కె. రాములు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రతి విద్యార్థికి రెండు జతల దుస్తులు, షూస్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఆధునాతనమైనటువంటి డిజిటల్ బోర్డులపై విద్య బోధన అందిస్తున్నామని తెలిపారు. అనుభవాద్యులైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని, మా పాఠశాలలో కంప్యూటర్ విద్య, సైన్స్ ల్యాబ్ మరియు బాలికల ఆత్మ రక్షణ కొరకై కరాటే శిక్షణ ఇప్పిస్తున్నామని, అలాగే ఇల్లంతకుంట పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 50 మందికి గాను 50 మంది ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ఈ పాఠశాల నుండి మండల స్థాయి జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీలకు మరియు సైన్స్ ప్రతిభ పోటీలకు హాజరై చక్కటి ప్రతిభను కనబరిచి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను తీసుకున్నారని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయ ప్రకాష్ మాట్లాడుతూ మా పాఠశాల పీఎం శ్రీ పాఠశాలగా గత సంవత్సరం ఎంపిక అయినదని అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్ మరియు ప్రతి తరగతులు ఐఎఫ్పి ఇంట్రాక్టివ్ ప్లాంట్ పానల్ బోర్డ్ పై విద్యాబోధన చేయుచున్నామని చెప్పారు. ఈ సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు 50 మంది పరీక్ష రాయగా 50 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఇల్లంతకుంట మండలంలో ప్రథమ స్థానాన్ని పొందడం జరిగిందని మా విద్యార్థులు గణిత ప్రతిభ పోటీలు సైన్స్ ప్రతిభ పోటీలు ఆంగ్ల ప్రతిభ పోటీలు జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి వరకు కూడా వెళ్లి పాల్గొనడం జరిగిందని అలాగే ఈ సంవత్సరం ఎన్ఎంఎంఎస్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని వీరికి ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున స్కాలర్షిప్ వస్తుందని తెలిపారు. మా పాఠశాలలో అనుభవద్యులైనటువంటి ఉపాధ్యాయులచే బోధన అందిస్తున్నామని మా పాఠశాల ఇల్లంతకుంటలో విద్యార్థులందరినీ చేర్పించగలరని తెలిపారు.మాజీ ఎంపీటీసీ రామ్ స్వరన్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఇల్లంతకుంట పాఠశాలకు మంచి పేరు ఉందని అలాగే ప్రస్తుతం ఉన్నటువంటి ఉపాధ్యాయ బృందం విద్యను బోధించడంలో చక్కటి కృషి చేస్తున్నారని ఈ సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో మంచి పేరు తీసుకురావడం జరిగిందని తెలిపారు.గ్రామంలోని పరిసర ప్రాంతాల గ్రామస్తులు వారి పిల్లలను ఇల్లందకుంట పాఠశాలలోనే చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి కే. రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. గోపి, గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి, రామ్ స్వరణ్ రెడ్డి, ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమ్మిరెడ్డి, అన్నపూర్ణ , సిహెచ్. రామకృష్ణ, ఎం. సుధాకర్ , కే. శంకర్, ఎం. ఐలయ్య, కే. సురేష్, పరమేష్, వీరస్వామి, వరలక్ష్మి, సతీష్, మరియు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గజగట్లపల్లిలో భూ భారతి రెవెన్యూ సదస్సు వద్ద నిరసన తెలిపిన భూ బాధిత రైతులు




**చిన్నశంకరంపేట జూన్ 9 (మన వార్త ప్రతినిధి నరేందర్)**తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూమిలో భూ పట్టాలు ఇవ్వాలని, ధరణి పోర్టల్ లో మాకు అన్యాయం జరిగిందని పాత పాస్ బుక్కులు చూపిస్తూ బాధిత రైతులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం చిన్నశంకరంపేట మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. 404 సర్వే నెంబర్ గల భూమిలో తాతల కాలం నుండి కాస్తులో ఉండి పంటలు సాగు చేస్తున్నామని రెవెన్యూ సదస్సులో బాధిత రైతులు దరఖాస్తు చేసుకున్నారు. తమ భూములకు గత ప్రభుత్వాలు పట్టాలు అందజేశారని పట్టాదారు పాసుపుస్తకాలు చూపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ ద్వారా తమకు అన్యాయం జరుగుతుందని ఆన్లైన్లో మా పేర్లు నమోదు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు భూ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని అధికారులతో మొరపెట్టుకున్నారు. పాత పాస్ పుస్తకాలు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేసి రైతులను ఆదుకోవాలని వారు అధికారులు కోరారు, గత కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులు స్పందించి వెంటనే న్యాయం చేయాలని వారు ఆందోళన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా తహసిల్దార్ మన్నన్ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు..

**జమ్మికుంట, జూన్ 09( మన వార్త ప్రతినిధి):**
అదనపు కట్నం కావాలని వేధింపులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు మేరకు అత్తింటి వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. సీఐ రామకృష్ణ గౌడ్ వివరాల ప్రకారం నాగంపేట గ్రామానికీ చెందిన వనిత కు నంగి శరత్ కుమార్ తో 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వివాహ సమయంలో ఇవ్వవలసిన కట్న కానుకలు ఇచ్చారు. వారికి ఇద్దరు ఆడపిల్లలు పుట్టడంతో అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని, భర్త తోపాటు అత్త మామ ,అడపడుతులు ఆడపడుచుల భర్తలు అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నారని నంగి వనిత ఫిర్యాదు చేయగా ఆరుగురి పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## యూసఫ్ గూడ కృష్ణానగర్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు...




**-అనుమతులు లేని అదనపు అంతస్తుల అక్రమ నిర్మాణాలు...**
**-మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు...**
**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జూన్ 9, మనవార్త.**
యూసఫ్ గూడ పరిధిలోని కృష్ణానగర్ లో అక్రమ నిర్మాణాలు యాదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. సదరు అక్రమ నిర్మాణదారుడు యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు మించి అంతస్తులు అక్రమంగా నిర్మిస్తున్నాడు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా హైకోర్టు అధికారులకు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన ఆగని అక్రమ నిర్మాణాలు. బాధ్యత కలిగిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ వారు ఈ అక్రమ నిర్మాణాల పై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ అక్రమ నిర్మాణం వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని అందుకే వారు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతగా ఉన్నట్టయితే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చేయాలే తప్ప ఇలా అక్రమ సంపాదనకు పాల్పడడం హేయమైన చర్య అని ప్రజలు ఛీ కొడుతున్నారు. ప్రజలు కట్టిన పన్నులను లక్షల్లో వేతనాలుగా తీసుకుంటూ ప్రభుత్వం కోసం ప్రజల కోసం పనిచేయాలే తప్ప వ్యక్తిగత ఆదాయం కోసం పనిచేయడం ఎంతవరకు సబబు అని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు నిజంగా బాధ్యత కలిగిన అధికారులే అయితే తమపై ఉన్న మచ్చను తొలగించుకొని వెంటనే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన రాచాల...



**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, జూన్ 9 మనవార్త.**
తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరిని సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రేనట్ల మల్లేష్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల వినోద్ సాగర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేందర్ సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్ తదితరులున్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు శుభాకాంక్షల వెల్లువ...



**జమ్మికుంట, జూన్ 09( మన వార్త ప్రతినిధి):**
నూతనంగా రాష్ట్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లరి లక్ష్మణ్ కుమార్ కు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దేశినికోటి, మాజీ ఎస్సి సెల్ జాయింట్ కన్వినర దొంత రమేష్, మాజీ మండల అధ్యక్షులు జిల్లెల్ల తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్, కళ్లెం సత్యనారాయణ రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ భోగంపాడు ఎక్కటి మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## హయత్ నగర్ లో ట్రంక్ లైన్ పనులు వెంటనే ప్రారంభించాలి: కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి




**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, జూన్ 9, మనవార్త.**
హయత్ నగర్ జలమండలి జి ఎం శ్రీనివాస్ రెడ్డితో జరిగిన ప్రజావాణి సమావేశంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి డివిజన్లో మధ్యలో ఆగిపోయిన ట్రంక్ లైన్ పనులు,నూతన త్రాగునీరు,భూగర్భ డ్రైనేజ్ లైన్ పనులపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న ట్రంక్ లైన్ పనులను ప్రతినిత్యం నా వంతు పాత్రగా పోషిస్తూ అదేవిధంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సహకారంతో ముందుకు నడిపిన విషయాన్ని గుర్తు చేస్తూ, బిల్లులు చెల్లించినప్పటికీ పనులు ప్రారంభించకపోవడంపై అధికారులను హెచ్చరించారు. వేంటనే సంబంధిత కాంట్రాక్టర్కు జీ ఎం తో ఫోన్ చేయించి పనులు ప్రారంభించాల్సిందిగా కోరారు. మరమ్మత్తులు,మాన్హెూల్స్ సమస్యలు,నూతన నీటి సరఫరా సమస్యలు, వివిధ కాలనీలలో పద్మావతి, చండేశ్వరి,చిత్రసీమ, రాజరాజేశ్వరి,సి ఎస్ ఆర్ గాయత్రి నగర్, శివం హిల్స్ వంటి కాలనీల సమస్యలపై స్పెషల్ డిస్కషన్ చేయడం జరిగింది అన్నారు. వస్తున్న వర్షాకాలపు దృశ్య 30 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత డ్రైనేజ్ లైన్ వ్యవస్థను వెంటనే పునరుద్ధరణ చేయాలని కోరడంతో జీ ఎం సానుకూలంగా స్పందించారని అని తెలిపారు. ఈ సమావేశంలో జలమండలి ఏ ఈ రాజు,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఆర్.ఎం.పి డాక్టర్ ఆత్మహత్య



**చేగుంట జూన్ 09,**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
అప్పుల బాధ భరించలేక ఆర్ఎంపి వైద్యుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట్ మండల్ పోతనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది, గ్రామానికి చెందిన బర్రె మహేష్ (30) గత కొంతకాలం నుండి తూప్రాన్ మండల్ మల్కాపూర్ గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తున్నాడు , కొంతకాలం నుండి తెలిసిన వారి నుండి, చుట్టాలు,స్నేహితుల, దగ్గర సుమారు 13, లక్షల మేరకు అప్పు చేశాడు, అప్పు తీర్చలేక, వేరే మార్గం లేక తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు త్రాగాడు, ఇది గమనించిన కుటుంబ సభ్యులు మెరిగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా రాత్రి మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు